# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 18 నవంబర్ 2023 పేజీలు 8




# రైతులు లీకేజీ నీళ్లు అడుక్కునే ఖర్మ లేకుండా చేశాను.

కాకతీయ, వరద కాలువల్లో

365 రోజులు నీళ్లుంచుతున్నాం..

పడిత్ భూములు పంట పొలాలైనయి...

తాగునీటి కటకట ఊర్లకు పిల్లనివ్వకపోతుండ్రి..

మిషన్ భగీరథతో తాగునీటి సమస్య తీర్చాము..

అసాధారణ అభివృద్ధి మీ కండ్ల ముందుంది..

- మోర్తాడ్ మండలంలో మంత్రి వేముల ప్రచారం..



నిజామాబాద్ ,నవంబర్ 17 (సూర్య న్యూస్)రైతులకు ఎస్సారెస్పీ లీకేజీ వాటర్‌ను అడుక్కునే దుస్థితి లేకుండా చేశామని రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి, బీఆరెస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్, పాలెం గ్రామంలో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గతంలో చుక్క సాగునీరు లేక బాధపడ్డ రైతులు ఎస్సారెస్పీ లీకేజీ వాటర్ కోసం తనను కోపగించుకున్నారని గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రాజెక్టులో సైతం నీళ్లు అడగంటడంతో లీకేజీ వాటర్ ఇవ్వలేకపోయామన్నారు. కానీ రెండేండ్లలో కాకతీయ, వరద కాలువను 365 రోజులు నీళ్లతో ఉంచుతానని మాటిచ్చి, చేసి చూపించానన్నారు. కాళేశ్వరం నీటిని రివర్స్ పంపింగ్ ద్వారా తెచ్చి వరదకాలువలో, ఎస్సారెస్పీలో నింపుకున్నామన్నారు. వరద కాలువలో తూములు పెట్టి ఎప్పుడు కావాలంటే అప్పుడు నీళ్లతో చెరువులు నింపుకునేలా చేశామన్నారు. లీకేజీ వాటర్ కోసం హైదరాబాద్‌కు బండ్లు కట్టుకుని పోయి ఎమ్మెల్యేలను అడుక్కునే ఖర్మ రైతులకు లేకుండా చేశానన్నారు. ఈ కృషితో పడిత్ భూములెన్నో పంట పొలాలుగా

మిగతా 2వ పేజీ లో...

## యువతను రెచ్చగొట్టి ఎన్నికల్లోలబ్ధి పొందడం కాదు

నగరంలో షబ్బీర్ అలీ పాదయాత్ర...



నిజామాబాద్, నవంబర్ 17 (సూర్యా న్యూస్)నిజామాబాద్ పట్టణంలోని ముదిరాజ్ గల్లి (పోచమ్మ గల్లి బొబ్బిలి వీధి) లో నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ పాదయాత్ర చేస్తూ అందరితో ఆప్యాయతగా కలుస్తూ ప్రతి ఒక్కని పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తమ సమస్యలు పరిష్కరించుకోవాలి అని ఓట్లు అడుగుతూ ఎన్నికల ప్రచారం చేశారుఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ పట్టణంలో ఏ గల్లికి వెళ్లిన ప్రజలందరూ సమస్యలతో ఏ కరువు పెడుతున్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం

మిగతా 2వ పేజీ లో...

# కాంగ్రెస్ పార్టీ తేలు వంటిది



కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మి మోసపోవద్దు

ఆ రెండు పార్టీలు ప్రజల గురించి ఎప్పుడూ ఆలోచించవు

పదిసార్లు అవకాశం ఇస్తే ఏమీ చేయని కాంగ్రెస్... ఒక్క అవకాశం ఇవ్వాలని అడగడం విడ్డూరం

నిత్యం తెలంగాణ ప్రజల బాగు కోసం ఆలోచించే సీఎం కేసీఆర్ ను ఆశీర్వదించండి

బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



నందిపేట్ లో మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో

పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నిజామాబాద్, నవంబర్ 17 (సూర్యా న్యూస్) కాంగ్రెస్ పార్టీ తేలు వంటిదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చెప్పినవి చెప్పినట్లు చేస్తున్న బీఆర్ఎస్ ను నమ్ముదామా లేదా కొత్త కథలు చెబుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్ముదామా అన్నది ఆలోచించాలని కోరారు. ఆ రెండు పార్టీలు ప్రజల గురించి ఎప్పుడూ ఆలోచించవని విమర్శించారు. నిత్యం తెలంగాణ ప్రజల బాగు కోసం

మిగతా 2వ పేజీ లో...

## బీఆర్ఎస్‌తోనే సంక్షేమం..అభివృద్ధి .. డీసీసీబీ చైర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డి



బాన్సువాడ టౌన్, నవంబర్ 17(సూర్య మేజర్‌న్యూస్): బీఆర్ఎస్ పార్టీఓనే సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని ఆర్ఫత్‌కాలనీ, పెద్ద మస్జీదుకాలనీ, టీచర్స్‌కాలనీలలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి భాస్కర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని భరోసా ప్రభుత్వంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. ముస్లిం మైనార్టీ సోదరులను అర్ఫత్ మజీద్, మదీనా మజీద్, టీచర్స్ కాలనీ మజీద్ మరియు పెద్ద మజీద్‌ల వద్ద కలిసి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం నేక్‌బీబీ సాహెబ దర్గా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు ముస్లిం

మిగతా 2వ పేజీ లో...

## బీఆర్ఎస్‌తోనే సంక్షేమం..అభివృద్ధి

మైనార్టీల కోసం ఏమీ చేయలేదని, కెసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల కోసం దేశంలోనే ఎక్కువగా నిధులను కేటాయించిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక 200 మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేశారన్నారు. రంజాన్ పండగకు ఉచితంగా బట్టలను పంపిణీ చేస్తుంది, ప్రభుత్వ నిధులతో అధికారికంగా రంజాన్ పండుగను నిర్వహిస్తుందని తెలిపారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి నియోజకవర్గంలో మజీద్‌లు, ఈద్గాలు, దర్గాల నిర్మాణానికి మరమ్మత్తులకు 40 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని వెళ్ళడిరచారు. బాన్సువాడ నియోజకవర్గంలో మైనార్టీల కోసం కోటగిరిలో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేశారని వెళ్ళడిరచారు. మైనారిటీ మహిళల కోసం బాన్సువాడలో ఉర్దూ మీడియం జూనియర్ కళాశాల, ఉర్దూ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశారని, ఇదే విధంగా భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి జరగాలంటే బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యేగా మన విలువైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతను రెచ్చగొట్టి ఎన్నికల్లోలబ్ధి పొందడం కాదు





అభివృద్ధి చేశామంటున్నారు వాళ్లు అభివృద్ధి పడే అవినీతి కమిషన్లు వచ్చే పనులు మాత్రమే చేశారు

బిజెపి ఏమో అబద్ధాలు చెబుతూ నీ అకౌంట్లో 15 లక్షలు వేస్తాం లక్షల ఉద్యోగాలు ఇస్తాం అని మాయమాటలు చెప్పి యువతను కులాల మతాల పేరిట రెచ్చగొట్టి వాళ్ళ భవిష్యత్తును నాశనం చేస్తుంది .వారికి ఉపాధి ఉద్యోగ విద్య ఆరోగ్య సదుపాయాలు కల్పించాలికేంద్రంలో 10 సంవత్సరాల నుండి అధికారంలో ఉండి ఏం అభివృద్ధి చేసారో చెప్పండి ప్రభుత్వ ఆస్తులు అమ్ముకోవడం తప్ప వేరే మార్గం తెలియదు.ప్రజల సొమ్ము దోచుకోవడం తన మిత్రులైన ఆదానీ అంబానీలకి పంచడం వాళు బాగుపడ్డారు తప్ప దేశ ప్రజలు గాని తెలంగాణ ప్రజలు గాని బాగుపడలేదు.కాంగ్రెస్ మాత్రం మేము గెలిస్తే అభివృద్ధి చేస్తాం పేదలను ఆదుకుంటాం అని చెబుతోంది కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధిలో పోటీ పడాలి తప్ప అవినీతిలో కాదు రాష్ట్రంలో ఆడబిడ్డలు ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితి కేసీఆర్ పాలనలో దాపురించింది..రాష్ట్రం మొత్తంలో బెల్ట్ షాపులు వైన్ షాపులు పెట్టి ప్రజలను తాగుబోతులుగా చేస్తున్నారు వాళ్లను ఆర్థికంగా దెబ్బతీస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ తేలు వంటిది



ఆలోచించే సీఎం కేసీఆర్ ను మరోసారి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.నందిపేట్ మండలంలో జరిగిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో ఆర్మూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డితో కలిసి కవిత గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత గారు ప్రసంగిస్తూ...బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజల గురించి ఆలోచించవని విమర్శించారు. చెప్పినవి చెప్పినట్లు చేస్తున్న బీఆర్ఎస్ ను నమ్ముదామా లేదా కొత్త కొత్త కథలు చెబుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్ముదామా అన్నది ఆలోచించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తేలు వంటిదని ధ్వజమెత్తారు. ఒక్క అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అంటున్నదని, 10 సార్లు అవకాశం ఇస్తే కాంగ్రెస్ ఏం చేసిందని నిలదీశారు. కర్నాటకలో అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడిచినా ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చే ప్రయత్నం చేయడం లేదని, పెన్షన్లు, కరెంటు ఇవ్వడం లేదని విమర్శించారు. గతంలో ఆ రాష్ట్రంలో 9 గంటలు వస్తున్న కరెంటును 5 గంటలకు పరిమితి చేశారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి మరొకసారి మోసపోదామా లేదా మంచి పనులు చేస్తున్న కారు గుర్తుకు ఓటేద్దామా అన్నది ఆలోచించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గతంలో కాంగ్రెస్ హయాంలో రూ. 200 మాత్రమే పెన్షన్ ఇచ్చేవాళ్లని, ఇప్పుడు ఊరిలో ఎంత మంది అర్హులు ఉంటే అంతమందికి రూ. 2 వేల పెన్షన్లను సీఎం కేసీఆర్ అందిస్తున్నారని వివరించారు. ఎన్నికల పూర్తయిన వెంటనే ఆ మొత్తాన్ని రూ. 3 వేలకు పెంచాలని, ఐదేళ్లలో వాటిని రూ. 5 వేలకు పెంచుకుంటూ వెళ్లాలని సీఎం కేసీఆర్ సంకల్పించారని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీడీ కార్మికులకు పెన్షన్లు ఇస్తున్న ఎకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. మూడో సారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కటాఫ్ డేట్ తో సంబంధం లేకుండా బీడీ కార్మికులందరికీ పెన్షన్లు అందిస్తామని ప్రకటించారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో సకాలంలో ఎప్పుడూ ఎరువులు అందించలేదని, సాగు, తాగు నీళ్లు ఇవ్వలేదని, అటువంటి పార్టీ మనకు అవసరమా అన్నది ఆలోచించాలని కోరారు. ఏమీ ఆదారంలేని పేద మహిళలకు సౌభాగ్య లక్ష్మీ పేరిట రూ. 3 వేల పెన్షన్ ను అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని వివరించారు. ఆర్థిక భారం తగ్గించాలన్న ఉద్దేశంతో కూ. 1200 గా ఉన్న గ్యాస్ సిలిండర్ ను రూ. 400కే సబ్సిడీ కింద ఇస్తామని అన్నారు. రైతు బంధు మొత్తం పెంపు, సన్న బియ్యం పంపిణీ, కేసీఆర్ రక్ష బీమా పథకాల గురించి వివరించారు. జీవన్ రెడ్డిని ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# రైతులు లీకేజీ నీళ్లు అడుక్కునే ఖర్మ లేకుండా చేశాను.





మారాయన్నారు. నాడు ఖాళీగా కనబడ్డ భూములు నేడు ఈంచు ఖాళీ లేకుండా పంట పొలాలతో కళకళలాడుతున్నాయన్నారు. తిమ్మాపూర్, పాలెం గ్రామంలో ఈ ఫలితాలు రైతన్నల కళ్లముందే ఉన్నాయన్నారు. డెబ్బై ఏండ్లు పాలించిన కాంగ్రెస్, బీజేపీ,టీడీపీ పార్టీలు మహిళల నీటి కష్టాలు తీర్చలేకపోయాయని విమర్శించారు. ఎన్నో గ్రామాలు తాగునీటి కటకటతో పిల్లనివ్వని ఊర్లుగా పేరుపడ్డ సంగతిని గుర్తు చేశారు. మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికి నల్లాపెట్టి శుద్ధమైన తాగునీటిని అందిస్తూ ఆ సమస్యను దూరం చేశామన్నారు. ఇదంతా ఆశామాషీగా జరిగిన అభివృద్ధి కాదని, అసాధారణ అభివృద్ధి అని గుర్తించుకోవాలని కోరారు. వాగుల్లో చెక్‌డ్యాంలు నిర్మించి ఈ గ్రామాల బోరు బావుల రైతులకు సాగునీటి ప్రయోజనం కల్పించామన్నారు. హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతల పథకానికి స్టీల్ పైప్‌లైన్ కోసం సీఎం కేసీఆర్‌కు విన్నవిస్తే రూ. 150 కోట్లు అయినా సరే చేసుకుందామని కేసీఆర్ మాటిచ్చారని మరోసారి గుర్తు చేశారు. తిమ్మాపూర్‌లో రూ.65 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించామన్నారు. నాటి కరెంటు కష్టాలు తీరి నేడు కరెంటు ఇబ్బందులు లేని పరిస్థితి కేసీఆర్ ప్రభుత్వం కల్పించిందన్నారు. కరెంటు లేక వాకిట్లో కూర్చుని బీడీలు చేసుకున్న రోజులను మహిళలు మరిచిపోరన్నారు. తిమ్మాపూర్‌లో రూ. 1.60కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు వేయించామన్నారు. రూ. 32 లక్షలతో రైతుల కోసం 5ఎంవీ ఐ ట్రాన్స్‌ఫర్ పెట్టించామన్నారు. కమ్మర్‌పల్లి వైపు, డబ్బా గ్రామాల వైపు డబుల్ రోడ్ల సౌకర్యం కల్పించానన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ మాదిరిగా రైతులకు అందిస్తున్న నాణ్యమైన 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతుబీమా , పేదింటి ఆడబిడ్డలకు పెండ్లిలకు లక్ష రూపాయల సాయం అందించే కళ్యాణలక్ష్మీ లాంటి పథకాలు వారు పాలిస్తున్న రాష్ట్రాల్లో లేవన్నారు. పక్కనే ఉన్న కర్ణాటక, మహారాష్ట్రలకు కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు వెళ్లి చూసి రావాలన్నారు. తాను చెప్పిన పథకాలు మహారాష్ట్ర, కర్ణాటకలో లేనట్లయితే ఈ గ్రామాల కాంగ్రెస్, బీజేపీ నాయకులు సైతం తనకే ఓటు వేయడం న్యాయమన్నారు. రెండు గ్రామాల్లో రైతులు, యువకులు ఘన స్వాగతం పలికారు. మహిళా రైతులు సైతం తరలి వచ్చి మంత్రికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు.పాల్గొన్నారు

## అత్యధిక మెజారిటీతో పోచారంను గెలిపించాలి

రుద్రూర్ సూర్య న్యూస్ నవంబర్ 17 బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని బాన్సువాడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి తెలిపారు . తెలంగాణా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రుద్రూర్ మండల కేంద్రంలో బూత్ ల వారీగా బీఆర్ ఎస్ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పోచారం సురేందర్ రెడ్డి పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బాన్సువాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డిని కారు గుర్తుకె ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన మ్యానిఫెస్టోలోని అంశాలు కేసీఆర్ భీమా పథకం ద్వారా ప్రతి పేద ఇంటికి రూ.5 లక్షలు, రైతులకు రైతు బంధు సహాయం ద్వారా రూ.16,000, పేద కుటుంబాలకు గ్యాస్ సిలిండర్ రూ.400, ఆసరా పెన్షన్ లు రూ.5016, సౌభాగ్య లక్ష్మి పేద మహిళలకు రూ.3000, కేసీఆర్ ఆరోగ్య రక్ష రూ. 15 లక్షలు, దివ్యంగుల పెన్షన్ రూ. 6,016 ఇలా ముఖ్యమంత్రి కేసిఆర్ అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని అన్నారు. వీటి గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. గుర్తుకు ఓటు వేసి బాన్స్వాడ నియోజకవర్గం అభ్యర్థి పోచారం శ్రీనివాస్రెడ్డిని బారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, పార్టీ ప్రధాన కార్యదర్శి బాలరాజు, పార్టీ గ్రామ అధ్యక్షుడు తోట్ల గంగారాం, విండో చైర్మన్ సంజీవ్ రెడ్డి, మాజీ విండో చైర్మన్ పత్తి రాము, పార్టీ సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ నియోజకవర్గానికి బ్యాలెట్ యూనిట్ల తరలింపు

## పర్యవేక్షించిన కలెక్టర్, అదనపు కలెక్టర్





నిజామాబాద్, నవంబర్ 17(సూర్య న్యూస్) : శాసనసభ ఎన్నికల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన భద్రత నడుమ శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ నుండి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి బ్యాలెట్ యూనిట్లు తరలించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డిల పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ఈవీఎం ల తరలింపు ప్రక్రియ నిర్వహించారు. సప్లిమెంటరీ రాండమైజేషన్ జాబితాను అనుసరిస్తూ బ్యాలెట్ యూనిట్లను అర్బన్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం.మకరందుకు అప్పగించగా, పోలీసు బందోబస్తు నడుమ ప్రత్యేక వాహనాల్లో వాటిని నియోజకవర్గ కేంద్రానికి తరలించి స్ట్రాంగ్ రూమ్ లో భద్రపర్చారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ఈ.సీ సూచనలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా బ్యాలెట్ యూనిట్లను తరలించారు. వాస్తవానికి ఇప్పటికే అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈవీఎంల తరలింపు పూర్తయ్యింది. అయితే నిజామాబాద్ అర్బన్ సెగ్మెంట్లో 21 మంది అభ్యర్థులు పోటీ చేస్తుండడంతో పోలింగ్ నిర్వహణ కోసం అదనపు బ్యాలెట్ యూనిట్లను ఏర్పాటు చేయడం అనివార్యమైంది. దీంతో అర్బన్ సెగ్మెంట్ కు ఇదివరకు కేటాయించిన 361 బ్యాలెట్ యూనిట్లతో పాటు ప్రస్తుతం సప్లిమెంటరీ రాండమైజేషన్ నిర్వహించి, ఆ జాబితా ప్రకారంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో 361 బ్యాలెట్ యూనిట్లను కేటాయించారు. ఈ ప్రక్రియలో ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.





అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బోధన్ రూరల్ మండలంలో రాంపూర్,కలదుర్కి గ్రామంలో రాజన్న చౌరస్తా నుండి బైక్ ర్యాలీ నిర్వహించి,ప్రచారాన్ని ప్రారంభించిన బోధన్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మోహన్ రెడ్డి. బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు తెలియజేయడం జరిగింది. అలాగే బిజెపికి ఓటు వేస్తె లాభం ఏంటో తెలియజేసారు,మన బోధన్ లో బిజెపిని గెలిపియాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి గారు,అడ్లూరి శ్రీనివాస్ ,సీనియర్ నాయకులు నర్సింహా రెడ్డి ,లచ్చప్ప,బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ ,బోధన్ మండల అధ్యక్షులు మనోహర్ ప్రధాన కార్యదర్శి,ప్రవీణ్ శివకుమార్, మరియు సీనియర్ నాయకులు,బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్రం ఇంచార్జ్ లు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

బిజెపి పార్టీలో చేరిన యువకులు....

లాంగడాపూర్ గ్రామానికి చెందిన పెద్దలు%ట%యువకులు 40 మంది కాంగ్రెస్ మరియు %ఎతీం% పార్టీలకు రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీ చేసే అభివృద్ధి పనులకు ఆకర్షితులై లిపద్మాకర్లి ఆధ్వర్యంలో,బోధన్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డి మోహన్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది. వారిని కండువకప్పి పార్టీలోకి ఆహ్వానించారు..

### 15వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మహేష్ బిగాల ....



ఇందూర్, నవంబర్ 17( సూర్య న్యూస్)బి.ఆర్.ఎస్ పార్టీ ఎన్. ఆర్.ఐ గ్లోబల్ కో ఆర్డినేటర్ శ్రీ మహేష్ బిగాల అర్సపల్లి లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకి ఓటు వేసి గణేష్ బిగాల ని గెలిపించి అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగించాలని ప్రజలను కోరారు.

కార్యక్రమంలో 15వ డివిజన్ కార్పొరేటర్ ముచుకుర్ లావణ్య,బి.ఆర్.ఎస్ నాయకులు ముచుకుర్ నవీన్, కులచారి సంతోష్,చేగంటి గంగధర్,ఆకుల శ్రీశైలం, అంత రెడ్డి దేవి,కొండపాక రాజేష్,ఎర్రం గంగధర్,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులని నమ్మొద్దు





### బీజేపీ అభ్యర్థిదన్ పాల్ సూర్యనారాయణ ..

నిజామాబాద్, నవంబర్ 17 (సూర్యా న్యూస్)శుక్రవారం 9 వ డివిజన్ లోని ఇంద్రపూర్ కాలనీ నుంచి బీజేపీ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా మనల్ని మోసం చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ ల అభ్యర్థుల ని నమ్మొద్దు అని అన్నారు నగరం లో కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ మీ వాడిని అని తిరుగుతున్నాడు అని మన సమస్యలు మనకు తెలుసుని కామారెడ్డి నాయకుడి కాదన్నారు కామారెడ్డి ప్రజలు చి కొడితే ఇక్కడ వచ్చి పోటీ చేస్తున్నాడు అన్నారు కామారెడ్డి సొంత నియోజకవర్గ ప్రజలే వద్దు అనుకున్నప్పుడు మనకు అవసరమా అని అన్నారు నేను గత ఎన్నో సంవత్సరాల నుండి నిజామాబాదు ప్రజలకు అందుబాటులో ఉంటూ మీ మధ్యలో ఉన్నవాడిని అన్నారు కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టింది అన్నారు కట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ని పేదల కి అంద చేయకపోవడం బాధాకరమని అన్నారు పేదల సమస్యలు ఎన్నో ఏండ్ల నుంచి వాళ్ళ బాధలు తీర్చే నాయకుడు కరువైయారని అన్నారు కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు స్కాం లు అవుతుందే బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అభివృద్ధి పరుగులు పెడుతుంది అన్నారు ఒక్క సారి కమలం పువ్వు కి ఓటేసి నన్ను భారీ మెజార్టీ తో గెలిపించగలరని మనవి మీ అందరి సహకారం తో గెలిచినా తరువాత ఇందూరు ప్రజల కష్టాలు తీరుస్తాను అని అన్నారు ఈ సందర్భంగా డివిజన్ నాయకులు భారీ గజమాల తో సన్మానించారు ఈ కార్యక్రమం లో 9 వ డివిజన్ నాయకులు కోడూరు నాగరాజు, సాయినాథ్,కిరణ్, మారుతీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, పంచ రెడ్డి లింగం, న్యాలం రాజు, బీజేపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

# వినాయక్ నగర్లో గణేష్ బీగాల లత ప్రచారం...





నిజామాబాద్ టౌన్,నవంబర్17(సూర్య న్యూస్)వినాయక్ నగర్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల లత బిగాల మరియు నగర మేయర్ దండు నీతు కిరణ్ ..లిబి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల గెలుపు కోసం వారి సతీమణి లత బిగాల వినాయక్ నగర్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కారు గుర్తుకి ఓటు వేసి గణేష్ బిగాల ని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# బాజిరెడ్డి గెలుపు కోసం మహాలక్ష్మి టెంపుల్ లో పూజలు....



నిజామాబాద్ టౌన్, నవంబర్ 17 (సూర్యా న్యూస్)నిజామాబాద్ రూరల్ నుండి పోటీ చేస్తున్న బి ఆర్ ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అత్యధిక మెజారిటీతో గెలవాలని శుక్రవారం గంగస్థాన్2 లో గల మహాలక్ష్మి టెంపుల్ లో పూజలు నిర్వహించారు.

గూపన్పల్లి చెందిన 3 వార్డు కార్పొరేటర్ చిటికెల శ్రీనివాసరెడ్డి లత దంపతులు , గంగస్తాన్ 2లో గల మహాలక్ష్మి టెంపుల్ లో బాజిరెడ్డి గోవర్ధన్ అత్యధిక మెజార్టీతో గెలవాలని కోరుకుంటూ, బాజిరెడ్డి గోవర్ధన్ సంబంధించిన కరపత్రాలను రాకేష్ పూజారి తో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ హైట్రిక్ సాధిస్తారని దీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులు ప్రజల్లో బలంగా నాటుకుందని , ప్రభుత్వం చేసిన అభివృద్ధి , ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అందిన ప్రతి ఒక్కరు టిఆర్ఎస్ కి ఓటు వేస్తారని అన్నారు. ఈసారి 50వేల మెజార్టీతో బాజిరెడ్డి గోవర్ధన్ విజయం సాధిస్తారని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసింది

### -బీజేపీ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి



కామారెడ్డి, నవంబర్ 17, సూర్య :తనకు టికెట్ ఇస్తానని చివరి వరకు నమ్మించి టికెట్ ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని బీజేపీ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సదాశివనగర్ మండలంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను పలకరిస్తూ ముందుకు సాగారు. కాంగ్రెస్ పార్టీ తనకు అన్యాయం చేసిన తీరును ప్రజలకు వివరించారు. 2018 లో టికెట్ ఇవ్వకపోవడంతో రెబల్ గా నామినేషన్ వేస్తే విత్ డ్రా చేయించారని, సురేందర్ గెలుపు కోసం నిరంతరం కృషి చేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే టిఆర్ఎస్ కు అమ్ముడుపోయారన్నారు. దొంగ సర్వే రిపోర్టులు చూపించి ఈసారి మదన్ మోహన్ రావుకు టికెట్ ఇచ్చి పార్టీకోసం పని చేసిన తనకు తీరని అన్యాయం చేస్తే బీజేపీ అక్కున చేర్చుకుందన్నారు. మూడు నెలలు అమెరికాలో ఉండి 18 మంది పీఏలను మెయింటెన్ చేసే మదన్ మోహన్ రావు గెలిచాక బీఆర్ఎస్ గూటికి చేరుతారని తెలిపారు. మదన్ మోహన్ రావు కేసీఆర్ మనిషి అని అన్నారు. ఎల్లారెడ్డి ప్రజలకు అన్ని సమయాల్లో అండగా ఉన్నానని తెలిపారు. ఉచిత బస్సులు ఏర్పాటు చేశానని, ప్రత్యేక అంబులెన్స్ ఏర్పాటు చేసి ఉచిత వైద్య సేవలు అందించామన్నారు. ప్రజలు చేతి గుర్తుకు ఓటువేసి మరోసారి మోసపోవద్దని కోరారు. ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే ప్రజలకు అందుబాటులో ఉండి ఎల్లారెడ్డిని అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్....



### - రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం....

### - బాన్సువాడ కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి.

రుద్రూర్ సూర్య న్యూస్ నవంబర్ 17 : మాయమాటలతో బీఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని బాన్సువాడ కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలో శుక్రవారం బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాసుల బాలరాజ్ ల చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రజలు కేసిఆర్ మాటలు నమ్మడం లేదని, మాయమాటలతో బీఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని వారు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ అని తెలిపారు . సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు విశ్వసిస్తున్నారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడిస్తామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. సోనియా గాంధీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు అయిన రాజీవ్ ఆరోగ్య భీమా 10 లక్షల రూపాయలు, నెలవారి పింఛన్లు 4000 రూపాయలు, మహాలక్ష్మి మహిళలకు ప్రతి నెల 2500 రూపాయలు, 500 లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఐదు లక్షల రూపాయలు, గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి 200 రూపాయలు, రైతు భరోసా పతియేట 15 వేల రూపాయలు, విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ పథకాలపై వారు వివరించారు. బీఆర్ఎస్ పార్టీ పై ప్రజలు విశ్వాసం కోల్పోయారని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాస్, రుద్రూర్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూరి చంద్రశేఖర్, పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్, కిసాన్ కేత అధ్యక్షులు అడప సాయిలు, కర్క అశోక్, పార్వతి ప్రవేణ్, ఇందూర్ కార్తిక్, ఇందూర్ కిరణ్, వడ్ల నరేష్, రజాక్, వివిధ మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు స్లిప్పులు పంపిణి జరిగేలా చూడాలి




### - జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

కామారెడ్డి, నవంబర్ 17, సూర్య :ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పులు , ప్రతి కుటుంభానికి ఒక ఓటరు గైడ్ పుస్తకం పంపిణి జరిగేలా పర్యవేక్షించవలసినదిగా జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ సెక్టోరల్ అధికారులకు సూచించారు. శుక్రవారం కామారెడ్డి ఆర్.డి.ఓ. కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సెక్టోరల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు ఓటరు స్లిప్పుల పంపిణి, సి-విజిల్ యాప్ ప్రాముఖ్యత, 30 న పోలింగ్ రోజు తప్పక ఓటు వేయడం తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. బూత్ స్థాయి అధికారులు తమ వెంట వెంట ఓటరు జాబితాను తీసుకెళ్తు ప్రతి రోజు వంద నుండి 120 ఇళు ల్ల తిరిగి ఓటరు స్లిప్పులు, ఓటరు గైడు అందించడంతో పాటు సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించి ఫిర్యాదు చేయుట, ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ డబ్బు, మద్యం పంపిణి చేయుట ఎన్నికల నియమావళికి నేరమని అవగాహన కలిగించాలని అన్నారు. ఈ నెల 30 న ఓటర్లందరూ తమ బాధ్యతగా తప్పక ఓటు వేసేలా బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు అవగాహన కలిగించాలని, సెక్టోరల్ అధికారులు ప్రతి రోజు వారి పనితీరును పర్యవేక్షిస్తూ త్వరగా ఓటరు స్లిప్పులు పంపిణి జరిగేలా చూడాలన్నారు. ఈ విఎం ల కమీషనింగ్ లో పూర్తి సెక్టోరల్ అధికారుల భాధ్యత కీలకమని, పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ రోజు అదనపు ఈవీఎం లతో ప్రెసిడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను అందుబాటులో ఉండి ఏ సాంకేతిక సమస్య తలెత్తిన మార్చాలని అన్నారు. ఏమైనా సందేహాలుంటే ఈ నెల 23,24 న ఈ.సి.ఐ. ఎల్ నుండి వచ్చే ఇంజనీర్లతో సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. పోలింగ్ బూతులతో అన్ని సదుపాయాలను మరొకసారి పరిశీలించుకోవాలని, సమయమవుతున్న ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు రాకుంటే విషం తెలుసుకొని సమస్య ఉంటె వెంటనే రిటర్నింగ్ అధికారికి తెలపాలన్నారు. వెబ్ కాస్టింగ్ తో పాటు సూక్ష పారిశీలకులు పోలింగ్ సరళిని పరిశీలిస్తుంటారని, ఎటువంటి ఏం.సి.సి. ఉల్లంఘన లేకుండా తటస్థంగా,నిజాయితీగా ఉండాలన్నారు.

ఈ సమావేశంలో తహశీల్ధార్ లత, సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. .

# కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసింది

### -బీజేపీ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి



కామారెడ్డి, నవంబర్ 17, సూర్య :తనకు టికెట్ ఇస్తానని చివరి వరకు నమ్మించి టికెట్ ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని బీజేపీ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సదాశివనగర్ మండలంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను పలకరిస్తూ ముందుకు సాగారు. కాంగ్రెస్ పార్టీ తనకు అన్యాయం చేసిన తీరును ప్రజలకు వివరించారు. 2018 లో టికెట్ ఇవ్వకపోవడంతో రెబల్ గా నామినేషన్ వేస్తే విత్ డ్రా చేయించారని, సురేందర్ గెలుపు కోసం నిరంతరం కృషి చేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే టిఆర్ఎస్ కు అమ్ముడుపోయారన్నారు. దొంగ సర్వే రిపోర్టులు చూపించి ఈసారి మదన్ మోహన్ రావుకు టికెట్ ఇచ్చి పార్టీకోసం పని చేసిన తనకు తీరని అన్యాయం చేస్తే బీజేపీ అక్కున చేర్చుకుందన్నారు. మూడు నెలలు అమెరికాలో ఉండి 18 మంది పీఏలను మెయింటెన్ చేసే మదన్ మోహన్ రావు గెలిచాక బీఆర్ఎస్ గూటికి చేరుతారని తెలిపారు. మదన్ మోహన్ రావు కేసీఆర్ మనిషి అని అన్నారు. ఎల్లారెడ్డి ప్రజలకు అన్ని సమయాల్లో అండగా ఉన్నానని తెలిపారు. ఉచిత బస్సులు ఏర్పాటు చేశానని, ప్రత్యేక అంబులెన్స్ ఏర్పాటు చేసి ఉచిత వైద్య సేవలు అందించామన్నారు. ప్రజలు చేతి గుర్తుకు ఓటువేసి మరోసారి మోసపోవద్దని కోరారు. ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే ప్రజలకు అందుబాటులో ఉండి ఎల్లారెడ్డిని అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్య, వైద్యం, రైతు సంక్షేమమే బీజేపీ లక్ష్యం

### - బీజేపీ కామారెడ్డి అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



కామారెడ్డి, నవంబర్ 17, సూర్య :కామారెడ్డి నియోజకవర్గ బిబిపేట మండల కేంద్రంలో బీజేపీ కామారెడ్డి అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిబీపేట మండల కేంద్రనికి చెందిన 32 మంది కాషాయ కండువా కప్పుకొని బీజేపీలో చేరారు.

ఈ సందర్భంగా బీజేపీ కామారెడ్డి అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలోని ప్రజలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించడమే కాకుండా రైతు సంక్షేమం కోసం రైతు సేవా కేంద్రాలు, కళ్ళాల ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. నేను ఉండేది కామారెడ్డిలోనే అని, గెలిపిస్తే 24 గంటలు అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రజలు అధికార పార్టీ, కాంగ్రెస్ పార్టీ వాళ్ళ మాయ మాటలు విని మోసపోవద్దు అని విజ్ఞప్తి చేశారు.

## చేతు గుర్తుకు ఓటేద్దాం.. మదన్ అన్న ను గెలిపించుకుందాం..



కామారెడ్డి, నవంబర్ 17, సూర్య : చేతు గుర్తుకు ఓటేద్దాం.. మదన్ అన్న ను గెలిపించుకుందాం..అని ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మదన్ మోహన్ అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎల్లారెడ్డి మండల కట్ట కింద తండా గ్రామంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మదన్ మోహన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధ్భంగా మదన్ మోహన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు పరిచే 6 గ్యారంటీ లను గ్రామ ప్రజలకు వివరించారు. అదేవిధంగా నల్లమడుగు సురేందర్ ఎల్లారెడ్డి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమని, లబ్ది దారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందలేదని, కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే గా గెలిపిస్తే సొంత ప్రయోజనాల కోసం బిఅర్ఏస్ పార్టీకి అమ్ముడుపోయాడు ఆని ప్రజలకు గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యే గా గెలవగానే ఒక రూపాయి జీతం తీసుకుని మిగిత జీతం ప్రజా సేవకు ఖర్చు చేస్తా ఆని ప్రజలకు హామీ ఇచ్చారు.

## అభివృద్ధి కొరకు ప్రశాంత్ రెడ్డిని గెలిపించండి

భీమ్‌గల్ , నవంబర్ 17 ( సూర్యన్యూస్ )భీమ్‌గల్ పట్టణ అభివృద్ధి కొరకు మంత్రి ప్రశాంత్ రెడ్డిని మరో సారి గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత, కన్నె సురేందర్ కోరారు. శుక్రవారం పట్టణం లోని ఒకటో వార్డ్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భీమ్‌గల్ ను మున్సిపాలిటీగా మార్చడంతో పాటు పట్టణ అభివృద్ధి కొరకు కోట్ల రూపాయల నిధులు కేటాయించిన సంగతి గుర్తు చేశారు. పట్టణ అభివృద్ధి అందరి కండ్ల ముందు కనిపిస్తుందని అలాంటి అభివృద్ధి ఆగకుండా ఉండేందుకు మరో సారి ప్రశాంత్ రెడ్డిని గెలిపించుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు . కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ఆరు గ్యారంటీ హామీలను ప్రజలు నమ్మొద్దని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు తెలంగాణ లో ఇస్తున్న హామీలు అమలు చేయడం లేదో ప్రశ్నించాలని సూచించారు.కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. సంక్రాంతి పండుగకు వచ్చే వీరిని నమ్మితే నిండా మునుగుతామని. కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి కి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గాడి శోభదేవి,మూత లత, కవిత గంగాధర్, సాగర్, అబ్దుల్లా, పోల్కం సుదర్శన్, హరీష్, శ్రీపాద గోపి, కంకణాల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు...

# గ్యారంటీలకు గాంధీలు.. క్షమాపణలకు బంట్రోతులా?

### "ఎక్స్" ద్వారా ప్రశ్నించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



నిజామాబాద్, నవంబర్ 17 (సూర్యా న్యూస్)గ్యారంటీలకు గాంధీలు... క్షమాపణలకు బంట్రోతులా? అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు ప్రశ్నించారు. సోనియా, రాహుల్ గాంధీలు అమవీరుల స్థూపం ముందు మోకరిల్లినా వారి పాపాలకు ప్రాయశ్చిత్తం ఉండదని పేర్కొన్నారు.అమరవీరులపై కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిదంబరం చేసిన వ్యాఖ్యలపై "ఎక్స్" ద్వారా కవిత గారు ఘాటుగా స్పందించారు.పదేళ్లలో ఒక్కసారి కూడా గాంధీ కుటుంబానికి వందలాది తల్లుల కడుపు కోత గుర్తురాకపోవడం బాధాకరమన్నారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణను మోసం చేసిన గాంధీలు కనీసం స్వయంగా క్షమాపణ చెప్పలేరా అంటూ నిలదీశారు. గ్యారంటీలకు గాంధీలు, క్షమాపణలకు బంట్రోతులా అంటూ ఆక్షేపించారు.ఆరు దశాబ్దాల పాటు తెలంగాణను మోసం చేసిన గాంధీలు కనీసం స్వయంగా క్షమాపణ చెప్పలేరా? అని అడిగారు. "పదేండ్లలో ఒక్కసారి కూడా మీ కుటుంబానికి వందలాది తల్లుల కడుపు కోత గుర్తు రాకపోవడం బాధాకరం!. ఈ గడ్డమీద జోడోయాత్రలు చేసి ఒక్కసారి కూడా జై తెలంగాణ చెప్పకపోవడం దారుణం. ఈ రోజుకీ మీకు అమరవీరుల స్థూపానికి దారి తెలియకపోవడం అత్యంత బాధాకరం." అని పేర్కొన్నారు.

## మానాల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ముత్యాల సునీల్ కుమార్






భీమ్‌గల్,నవంబర్ 17( సూర్య న్యూస్)మానాల గ్రామంలోని స్కూల్ తాండ దేవాగతండా, చింతామణి తాండ,అడ్డ బార్ తాండ,ఈదైడి తాండా మరో 18 తండాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులను ఆదుకొని అక్కున చేర్చుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేద గిరిజన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పోడు భూములకు పట్టాలిస్తామని గిరిజనులను వ్యవసాయ రంగంలో ఉన్నతులుగాతీర్చిదిద్దుతామని తెలిపారు.పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, మహిళలకు 500 కే గ్యాస్ ఇస్తామని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని తెలిపారు.పంట పెట్టుబడి సాయం రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి 15000 రూపాయలు అందిస్తామని తెలిపారు. ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానాల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ముత్యాల సునీల్ కుమార్





భీమ్‌గల్,నవంబర్ 17( సూర్య న్యూస్)మానాల గ్రామంలోని స్కూల్ తాండ దేవాగతండా, చింతామణి తాండ,అడ్డ బార్ తాండ,ఈదైడి తాండా మరో 18 తండాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులను ఆదుకొని అక్కున చేర్చుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేద గిరిజన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పోడు భూములకు పట్టాలిస్తామని గిరిజనులను వ్యవసాయ రంగంలో ఉన్నతులుగాతీర్చిదిద్దుతామని తెలిపారు.పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, మహిళలకు 500 కే గ్యాస్ ఇస్తామని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని తెలిపారు.పంట పెట్టుబడి సాయం రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి 15000 రూపాయలు అందిస్తామని తెలిపారు. ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి గెలుపు కోసం మాదిగ దండోరా విస్తృత ప్రచారం..

### వేల్పూర్‌లో భారీ బైక్ ర్యాలీని ప్రారంభించిన మంత్రి వేముల ..

### మాదిగ దండోరా యువత పిలుపు..





వేల్పూర్ నవంబర్ 17 (సూర్యా న్యూస్)మాదిగ దండోరా యువత మంత్రి ప్రశాంత్‌రెడ్డికి అండగా నిలబడ్డారు. బాల్కొండ నియోజకవర్గంలో మాదిగలంతా బీఆరెస్ అభ్యర్థిగా ఉన్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని, ఊరూరా ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. 200కు పైగా బైకులతో ర్యాలీగా శుక్రవారం మాదిగ దండోరా యువత మంత్రి వేములు గెలుపుకు మద్దతుగా వేల్పూర్‌కు తరలివచ్చారు. వారిని మంత్రి సాదరంగా ఆహ్వానించారు. వేల్పూర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళలర్పించిన మంత్రి బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాదిర దండోరా యువత శుక్రవారం నుండి ప్రతీ ఊరు తిరుగుతూ మాదిగలను చైతన్యం చేసి వేముల గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ డీ రాజేశ్వరరావు తదతరులు పాల్గొన్నారు.

### ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లయితే

### సి- విజిల్ అప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు

వేల్పూర్, నవంబర్ 17(సూర్య న్యూస్)వేల్పూర్ మండల రెవెన్యూ కార్యాలయంలో బి ఎల్ ఓ లకు ఓటర్ స్లిప్స్, ఓటర్ గైడ్ లను ఎమ్మార్వో నాగార్జున, ఎంపీడీవో కమలాకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ఈరోజు వేల్పూర్ మండలంలోని బి ఎల్ వో లకు ఓటర్ స్లిప్ లను, ఓటర్ గైడ్ లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా బిఎల్ఓ లకు పలు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.. ప్రతి ఒక బూతు లెవల్ ఆఫీసర్ ఈరోజు తీసుకున్నటువంటి ఓటర్ స్లిప్పులను, ఓటర్ గైడును అదేవిధంగా %జ-ఎఱఅస్త్రఅశ్రీ% (సి -విజిల్ ) మొబైల్ ఆప్ పాంప్లెంటును ప్రతి ఒక కుటుంబానికి పంపిణీ చేయాలని తెలిపారు... వేల్పూర్ మండలం లో 39 పోలింగ్ స్టేషన్లో ఉన్నాయని ఇందులో మేల్ ఓటర్లు 16,502 మంది ఉన్నారని అదేవిధంగా ఫిమేల్ ఓటర్లు 19,616మంది ఉన్నారని తెలిపారు.. ఇచ్చిన ఓటర్ స్లిప్పులను బూతు లెవల్ ఆఫీసర్లు నవంబర్ 20వ తేదీ లోపు పంపిణీ చేయాలని సూచించారు.... ఎవరైన చనిపోయిన ఓటర్ పేరు లిస్టులో ఉన్నట్లయితే వారి స్లిప్పులను పంపిణీ చేయకూడదని తెలిపారు. ప్రతి ఒక ఓటరు ఓటర్ గైడును చదివి ఓటు హక్కును ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని సూచించారు అదేవిధంగా ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సి- విజిల్ అప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ అధికారులు ఎమ్మార్వో నాగార్జున, ఎంపీడీవో కమలాకర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్,సెక్టరల్ ఆఫీసర్స్, బూతు లెవెల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఒక్కటైన కాంగ్రెస్ నేతలు.... జోరుగా ప్రచారాలు





బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 17(సూర్య మేజర్‌న్యూస్): బాన్సువాడ కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డ కాంగ్రెస్ నేతలందరూఏకమయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ప్రచారాలకు శ్రీకారం చుట్టారు. నేతలందరూ ఏకం కావడంతో కాంగ్రెస్ ప్రచారాలు జోరుగా సాగుతున్నాయి. శుక్రవారం అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి బాన్సువాడ నియోజకవర్గంలోని

వర్ని మండలం జాకొరా, కూనీపూర్, జలాల్‌పూర్, హన్మాజీపేట్ తదితర గ్రామాల్లో కాసుల బాలరాజ్, ఎలమంచిలి శ్రీనివాసరావు, ప్రతాప్ సింగ్‌రాథోడ్, కూనిపూర్ రాజిరెడ్డితో కలిసి రవీందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఖరారు చేయడంతో, స్థానిక పార్టీ నేతలందరూ పూర్తి మద్దతు ప్రకటించారని, వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రజల సేవకునిగా పనిచేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ కు ఆదరణ పెరిగిందని, పల్లె పల్లె కాంగ్రెస్ వైపే చూస్తుందన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ కి ఓటు వేయడానికి ఎప్పుడో నిర్ణయం తీసుకున్నారని తమకు సమాచారం ఉందన్నారు. బాన్సువాడలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హామీ ఇస్తున్నాను అని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష గుర్తించి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని, ఆమె ఆకాంక్ష నెరవేరడానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు కాసుల బాలరాజ్, కూనిపూర్ రాజిరెడ్డి, ప్రతాప్ సింగ్, ఎలమంచిలి శ్రీనివాస్, అంజత్‌ఖాన్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పోచారం గెలుపు కొరకు బోర్లంలో ఇంటింటి ప్రచారం



బాన్సువాడ టౌన్, నవంబర్ 17(సూర్య మేజర్‌న్యూస్): బాన్సువాడ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటికి వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు ఇంటింటికి వెళ్లి కెసిఆర్ ప్రవేశపెట్టిన తమ పార్టీ మేనిఫెస్టోలో ఉన్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి పోచారం శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఏఎంసీ చైర్మన్ నెర్రెనర్సింలు, రెడ్ క్రాస్ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి, మండల రైతు బందు డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టీ.రాజేశ్వర్‌గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు, 215వ బూత్ ఇంచార్జి పుట్టి లక్ష్మణ్, 214బూత్ ఇంచార్జ్ మన్నె చిన్న సాయిలు, గ్రామ బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి జగ్గా ఆనంద్, వార్డ్ సభ్యులు పీ.జీవన్, మన్నె నాగభూషణం, బి ఆర్ ఎస్ నాయకులు మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ జలీల్ జోగోళ్ళ మోహన్, సులేమాన్, సయ్యద్ అమిన్, కొత్తపల్లి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

నిజాంసాగర్, నవంబర్ 17(సూర్య మేజర్‌న్యూస్): కాంగ్రెస్ పార్టీ జుక్కల్ అభివృద్ధికి కట్టుబడి ఉందని జుక్కల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట లక్ష్మీకాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం నిజాంసాగర్ మండలంలోని మంగ్లూర్, నర్సింగ్‌రావుపల్లి, వెల్గనూర్ తదితర గ్రామాలలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామ గ్రామాన ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వ అన్యాయాన్ని నిర్మూలించాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న తనకు హస్తం గుర్తుకు ఓటు వేసి జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ప్రచారంలో భాగంగా ఆయన సమక్షంలో ఆయా పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లికి తొలి పూజ...

భీమ్‌గల్ , నవంబర్ 17 ( సూర్యన్యూస్ )ఈ నెల 18 నుండి ప్రముఖ పుణ్య క్షేత్రం అయిన శ్రీ లక్ష్మీ నృసింహుని క్షేత్రం పై స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. అందులో భాగంగా శుక్రవారం బడా భీంగల్ పెద్దమ్మ తల్లి ఆలయం లో ఎల్లమ్మ తల్లికి తొలి పూజ అర్చకులు నిర్వహించడం జరిగింది. శ్రీ నింబాచల క్షేత్ర దేవి అయిన పెదంగంటి ఎల్లమ్మ తల్లికి తొలి పూజ జరిపి అమ్మవారికి శేష వస్త్రాలు ఫల మంత్రాక్షత సాహితీ సారెను సమర్పించారు.శ్రీ లక్ష్మీ నరసింహుని బ్రహ్మోత్సవాలు ఈ నెల 17 నుండి ప్రారంభం కానున్నాయి. అందులో భాగంగా ఈ నెల 18న భీంగల్ గ్రామాలయం లో నుండి స్వామి స్వామి వారి ఉత్సవ విగ్రహాలు కొండ కు బయలు దేరనున్నాయి.ఈ నెల 18 నుండి కొండపై 28 వరకు స్వామి వారి కార్తీక మాస బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఆలయ ధర్మ కర్త నంబీ లింబాద్రి కుటుంబ సభ్యులు బ్రహ్మోత్సవాలు జరిపించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.



# దేవాలయాలపై కూడా పోచారం పెత్తనమేలా?



.. బీజేపి అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణ

బాన్సువాడ (ప్రతినిధి, నవంబర్ 17(సూర్య మేజర్‌న్యూస్): దేవాలయాలపై సైతం పోచారం శ్రీనివాస్‌రెడ్డి పెత్తనం ఏమిటని భారతీయ జనతాపార్టీ బాన్సువాడ ఎమ్మెల్యే అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణ మండిపడ్డారు. ఆలయానికి పోచారం కుటుంబ సభ్యులు ఏ విధంగా ధర్మకర్తలని ప్రశ్నించారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని తిమ్మాపూర్ వెంకటేశ్వర ఆలయం 1965 నుండి ఉందని, 2015లో ఆలయ అభివృద్ధి కోసం 398 ఎకరాలు ప్రభుత్వం కేటాయించిందని, 20 కోట్ల రూపాయలు ఆలయ నిర్మాణానికి మంజూరు చేసిందన్నారు. ఆలయ ధర్మకర్తలంటే తమ పూర్వీకులు నిర్మించిన ఆలయాలకు ధర్మకర్తలుగా ఉంటారు కానీ ఇక్కడ తిరుమల వెంకన్న ఆలయ ధర్మకర్తలుగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆయన సోదరుడు శంభురెడ్డిలు ఏ రకంగా ధర్మకర్తలు అవుతారాన్నరు. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలు రెండు కిలోల నుండి 5 కిలోల వరకు బంగారం భక్తులు కానుకల రూపంలో సమర్పిస్తారని, స్థానిక ప్రజల అభిప్రాయం ప్రకారం ప్రతి సంవత్సరం కోటి రూపాయల కానుకలు భక్తులు హుండీలో వేస్తారన్నారు. దేవస్థానం నుండి భక్తుల ప్రతిపాదనతో కమిటీ ఏర్పాటు చేసి దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ నిర్వహణ పనులు చేపట్టాల్సి ఉన్నప్పటికీ తిమ్మాపూర్ వెంకటేశ్వర ఆలయంలో మాత్రం కేవలం పోచారం కుటుంబ సభ్యులే తమ సొంత సంస్థానంలా వ్యవహరిస్తున్నారన్నారు. పోచారం కుటుంబ సభ్యులకు దేవుడిపై భక్తి ఉన్నదా లేక దేవుడి హుండీ, దేవుడి మన్యంపై శ్రద్ధ ఉందా అని బాన్సువాడ ప్రజలు ఆలోచిస్తున్నారన్నారు. దేవస్థాన విశ్రాంతిభవనం నుండే రాజకీయ కార్యకలాపాలు కొనసాగించడం ఏమిటని మండిపడ్డారు. ఈ ప్రశ్నలన్నింటిని తేటతెల్లం చేసేందుకు పోచారం శ్రీనివాస్‌రెడ్డి మౌనం వీడి నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా సీనియర్ నాయకులు శ్రీనివాస్ గర్గే, పట్టణ అధ్యక్షుడు గుడుగుట్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు చిదుర సాయిలు, అర్సపల్లి సాయిరెడ్డి, శ్రీధర్ సక్సేన, కోనాల గంగారెడ్డి, జుట్టు సాయిలు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం ఒకటే

- కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడు..
- ఆర్మూర్ లో గుండాగిరిని తరిమికొట్టండి..
- 6 గ్యారంటీలను అమలు చేస్తాం..
- ఐదు రాష్ట్రాలలో కాంగ్రెస్ విజయం ఖాయం..
- వినయ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి..
- మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్..



నిజామాబాద్ , నవంబర్ 17(సూర్య న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఎన్నికలలో పోటీలో ఉన్న బీఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం ఒకటేనని, ఈ మూడు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయి కాబట్టి ఓటర్లు ఆలోచించి కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించాలని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ శ్రావణ్ గార్డెన్ లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని పోలింగ్ బూత్ స్థాయి నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంఐఎం కాంగ్రెస్ ఓట్లను చీల్చడానికి బీఆర్ఎస్, బిజెపికి మద్దతు ఇస్తుంది కాబట్టి మైనార్టీలతో పాటు అన్ని వర్గాల వారు చేతి గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ కు ఓట్లు వేస్తే ఓట్లు చీలిపోతాయని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వక మోసం చేశారన్నారు. ఈ ఎన్నికలలో బిజెపి మూడో స్థానంలో ఉందన్నారు. ఆర్మూర్ లో వినయ్ రెడ్డి గెలుపు ఖాయమన్నారు. ప్రతి ఒక్కరూ వినయ్ రెడ్డిగా భావించి బూత్ స్థాయిలో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బూత్ కమిటీ సభ్యులు పోలింగ్ రోజు అతి జాగ్రత్తగా వ్యవహరించాలని, ఏమరపాటుగా వ్యవహరించవద్దని, పోలింగ్ కేంద్రాలలోనే ఏజెంట్లు నిర్లక్ష్యంగా ఉండవద్దన్నారు. ఆర్మూర్ లో గుండాగిరిని తరిమికొట్టి స్వచ్ఛమైన వినయ్ రెడ్డిని గెలిపించాలన్నారు. 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో ఐదు లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. 40 కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టును లక్ష కోట్లకు పెంచి కేసీఆర్ ప్రభుత్వం అవినీతి, అక్రమాలకు పాల్పడిందని విమర్శించారు. కెసిఆర్ డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన మేడిగడ్డ నాణ్యత లేక కుప్పకూలిందన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడగానే రైతులకు రు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం రాజస్థాన్, కర్ణాటకలో అమలు చేసిందన్నారు. మైనార్టీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే అదే ఊపులో మహారాష్ట్రలో సైతం గెలుస్తామని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇస్తుందని, ప్రతి గృహానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు కచ్చితంగా ఇస్తుందని పేర్కొన్నారు.

అంతకుముందు మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ సమక్షంలో వివిధ పార్టీల నుంచి రాజీనామా చేసిన నాయకులు కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశంలో ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... పోలింగ్ రోజు ప్రతి ఒక్క ఏజెంట్ పోలింగ్ బూత్ లో చాలా జాగ్రత్తగా ఉండవలెనని అన్నారు. వివిధ పార్టీల నాయకులు మిమ్మల్ని ప్రభావితం చేసే అవకాశం ఉంటుందని, మీరు ఎవరికి కూడా ప్రభావితం కావద్దని, మీరు ఏజెంట్ గా ఉన్నప్పుడు మీ గ్రామంలో సంబంధించిన ప్రజలు మిమ్మల్ని చూసి ఓటు వేయడం జరుగుతుంది. కనుక మీరు చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో ప్రజలు గెలిపిస్తే... నేను గెలిచినట్లే అని ఆయన ఈ సమావేశంలో అన్నారు. ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆర్టీసీకి సుమారు రెండు కోట్ల 17 లక్షలు బాకీ ఉన్నాడని, ఈ విషయం అఫిడేట్లో చూపించలేదని అన్నారు. ఇతను పోటీ చేయడానికి అనర్హుడని ప్రకటించాలన్నారు. ఎలక్షన్స్ అయిన తర్వాత లేదంటే లీగల్ గా పోతామని అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేను తరిమి కొట్టే సమయం దగ్గర పడిందని అన్నారు. ఆర్మూర్ నియోజవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రతినిధులు డాక్టర్ అంజలి, జహర్, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ధర్మపురి సంజయ్, కాంగ్రెస్ నాయకులు గోర్త రాజేందర్, మార చంద్రమోహన్, యాల్ల సాయి రెడ్డి, మంథని శ్రీనివాస్ రెడ్డి, సాయిబాబా గౌడ్, మాజీ ఎంపీపీ ఇట్టడి భాజన్న, మండల పార్టీ అధ్యక్షులు జీవన్, విజయ్, మంద మహిపాల్, మహమూద్ అలీ, రవికాంత్ రెడ్డి, ఎస్.కె బాలు, మాజీద్, జిమ్మి రవి, మూగ ప్రభాకర్, నారాయణ, ఏఐసీసీ పీసీసీ ప్రతినిధులు నియోజకవర్గ నాయకులు బూస్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగరం లో ప్రచారం నిర్వహించిన బి ఆర్ ఎస్ నాయకులు..



నిజామాబాద్ టౌన్,నవంబర్17(సూర్య న్యూస్)నిజామాబాద్ నగరం లోని అన్ని డివిజన్ లలో ప్రచారం నిర్వహించిన బి.ఆర్.ఎస్ పార్టీ కార్పొరేటర్లు,డివిజన్ ఇంచార్జ్ లు, కార్యకర్తలు బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల గెలుపు కోసం నిజామాబాద్ నగరంలో బి.ఆర్.ఎస్ పార్టీ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు, నాయకులు ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యం లో బి.ఆర్.ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు ఎమ్మెల్యే గణేష్ బిగాల నాయకత్వంలో నిజామాబాద్ నగరం జరిగిన అభివృద్ధి ని ప్రజలకు వివరించి కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

## కాంగ్రెస్ మేనిఫెస్టోతో అన్ని వర్గాల వారికి లబ్ధి

.. సర్పంచ్ అరిగే సాయిలు



బాన్సువాడ టౌన్, నవంబర్ 17(సూర్య మేజర్‌న్యూస్): కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం, నసురుల్లాబాద్ మండలంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. నసురుల్లాబాద్ మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ అరిగే సాయిలు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డిని గెలిపించాలని, కాంగ్రెస్ గెలుపుతోనే ప్రజల జీవితంలో వెలుగులు వస్తాయి అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీకి చేయూతనిచ్చి ఆ పార్టీ అభ్యర్థి రవీందర్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన పథకాలు, ప్రతి ఒక్కరికి వర్తిస్తాయని, ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ ప్రచారంలో మాజీ ఎంపిటిసి శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సాయగౌడ్, బోధనం గంగారం, అయినల లింగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భారీ సంఖ్యలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

## 0.200 మిల్లి గ్రాముల బంగారంతో ప్రపంచ వరల్డ్ కప్ తయారుచేసిన యువకుడు





వెల్పూర్,నవంబర్17(సూర్య న్యూస్)వేల్పూర్ మండలం పడగల్ గ్రామానికి చెందిన స్వర్ణకారుడు మంచిర్యాల నవీన్ కుమార్ 36 సంవత్సరాలు అతి చిన్న క్రికెట్ ప్రపంచ వరల్డ్ కప్ తయారుచేసి అందరిని ఆశ్చర్యపరిచారు విశేషమేమిటంటే భారత జట్టు కప్ గెలిస్తే ఎలా ఉంటుందోనని దీనిని 0.200 మిల్లి గ్రాముల బంగారంతో తయారుచేసినట్లు తెలిపారు ఈ కప్పు ఎత్తు ఒక సెంటీమీటర్ వృత్తిరీత్యా బంగారం పనిచేస్తుండడంతో దీన్ని తయారు చేసినట్లు చాలా సంతోషంగా ఉందని నవీన్ పేర్కొన్నారు. గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**17 , 18 డివిజన్ లలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన**

**ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల ...**

**బోనమెత్తిన మహిళలు...**

**ప్రతీ వీధి లో మంగళ హారతులతో ఘన స్వాగతం**

**పలికిన మహిళలు...**

**మేమంతా మీ వెంటే ఉంటామంటూ...**

**బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గణేష్ బిగాల కి మద్దతు**

**తెలిపిన ప్రజలు...**







నిజామాబాద్, నవంబర్ 17 (సూర్యా న్యూస్)బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ శ్రీ గణేష్ బిగాల 17 , 16 డివిజన్ ల లోని గౌతమ్ నగర్, దుబ్బా లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
బి.ఆర్.ఎస్ ప్రభుత్వం లో జరిగిన నిజామాబాద్ అభివృద్ధి గురించి మరియు కేసీఆర్ గారి నాయకత్వం లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్తించారు.నిజామాబాద్ నగరం శాంతి యుతంగా ఉంటూ మరింత అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు కావాలన్న కారు గుర్తుకి ఓటు వేసి బి.ఆర్.ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.స్థానిక యువత కోసం ఐటి హాబ్ నిర్మాణం చేసి ఉద్యోగాలు కల్పించామని,బి.ఆర్.ఎస్ పార్టీకి ఓటు వేస్తే నిరంతరం జాబ్ మేళాలు నిర్వహించి యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.అభివృద్ధి కి సజీవ సాక్షాలు అయిన ఐటి టవర్,వైకుంతదామము, నూతన సమీకృత కార్యాలయాలు మీ ముందే ఉన్నాయన్నారు.మరోసారి దీవించండి మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ కార్పొరేటర్ మాయవార్ సవిత రాజు,కో అప్షన్ మెంబర్ చంద్ర కల,మాజీ కార్పొరేటర్ మాయవార్ సాయిరాం,నాయకులు మాయవార్ సంతోష్,మాయవార్ శివ,16 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పంచారెడ్డి సురేష్,పంచారెడ్డి అనిత,పంచారెడ్డి లక్ష్మణ్, మధుకర్ రెడ్డి, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కాంగ్రెస్ పార్టీలను నమ్మితే మోసపోతాం.. మోసపోయితే గోసపడతాం....





**రైతుబంధు కేసీఆర్ కావాలన్నా...**

**రాబందు కాంగ్రెస్ కావాలన్నా...**

**తాడెం మోపాల్ కంజర కులాస్పూర్ సింగంపల్లిలో**

**బ్రహ్మరథం పట్టిన నియోజకవర్గ ప్రజలు...**

**మళ్లీ ఆశీర్వదించండి.....**

**ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించండి.**

**మోపాల్ మండలంలో మంగళ హారతితో గణస్వాగతం**

**పలికిన మహిళా మణులు...**

**రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్**

నిజామాబాద్ ,నవంబర్ 17 (సూర్య న్యూస్)ఎన్నికల ప్రచార భాగంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని మోపాల్ మండలంలో రూరల్ ఎమ్మెల్యే బీ ఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పర్యటించారు.ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూగత ప్రభుత్వాలు రూరల్ నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత తొమ్మిది ఏళ్లలో ఎనలేని అభివృద్ధి చేయడం జరిగింది.నియోజకవర్గ ప్రజలకు మంచి చేకూరే విధంగా అనేక సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలించినప్పుడు మూడు నుంచి నాలుగు గంటల కరెంటు ఇస్తే రైతులు రాత్రిపూట వెళ్లి విద్యుత్ షాక్ కి పాము కాటుకి గురై చనిపోయేవారు.మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే నాలుగు గంటల కరెంటు ఇస్తామని చెప్పడం జరుగుతుంది. ప్రజలు ఎంతైనా ఆలోచించాల్సిన అవసరం ఉంది, మోసపోతే గోసపడతాం ప్రజలు ఆలోచించాలి..కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మళ్లీ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని లంచగొండితనం ఎక్కువ అవుతుందని తెలిపారు.రైతుబంధు రైతు బీమా ఇస్తూ రైతులను ఆదుకుంటున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు.
కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలైన ఆడబిడ్డలకు మేనమామ కట్నం కింద లక్ష 116 రూపాయలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క పింఛన్దారుడికి విడతల వారిగా పెంచి 5 వేలకు పెంచనున్న పెన్షన్లు.. గత ప్రభుత్వాలు పేద ప్రజలను పట్టించుకున్న నాధుడే లేకుండే రాష్ట్ర ప్రభుత్వం పేదలను హక్కున చేర్చుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మాత్రమే. ఒకవైపు బిజెపి ప్రభుత్వం కుల మతాల మధ్య చిచ్చు పెడుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు అడ్డుపడుతుంది. రైతు రుణమాఫీకి అడ్డుపడుతున్న కాంగ్రెస్ బిజెపి పార్టీ నాయకులు, రైతు రుణమాఫీకి దళిత బందుకు ప్రజలకు అందకుండా అడ్డంకులు వేస్తున్నారు అని మండిపడ్డారు.
బీ ఆర్ఎస్ ప్రభుత్వం వల్లనే పెన్షన్లు పెంచుకోవడం జరిగింది. బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వంనియోజకవర్గంలో అన్ని గ్రామాలు చాలా అభివృద్ధి చెందాయి. వైకుంతధామాలు, పల్లె ప్రకృతి వనాలు, సిసి రోడ్లు డ్రైనేజీలు, ఏర్పాటు చేసి గ్రామాలను పచ్చదనంగా తీర్చిదిద్దడం జరిగింది. నాలుగు గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలా.... 24 గంటల ఇచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా ప్రజలే ఆలోచించాలని తెలిపారు.ప్రజలంటే టీఆర్ఎస్ ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం అంటే అభివృద్ధి అని ప్రజలు తెలుసుకోవాలన్నారు. రాబోయే ఎలక్షన్ లో మూడవసారి దీవించి ఆశీర్వదించాలని మోపల్ మండల ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నూడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి, భూమారెడ్డి, ఎంపీపీ లతా కన్నెరాం, జడ్పిటిసి కమల నరేష్, సర్పంచులు రవి, ముత్యం రెడ్డి, కంజర భూమయ్య, సాయి రెడ్డి, మమతా సాయి రెడ్డి, భరత్, టిఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, సొసైటీ చైర్మన్లు సొసైటీ డైరెక్టర్లు సర్పంచులు ఉప సర్పంచ్లు కార్యకర్తలు ముఖ్యంగా గ్రామాల ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిరికొండ మండలం ప్రచారం నిర్వహించిన డాక్టర్ భూపతి రెడ్డి...





ఇందూర్, నవంబర్ 17 (సూర్య న్యూస్) నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి శుక్రవారం సిరికొండ మండలం లో ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో భూపతి రెడ్డికి స్వాగతం పలుకుతూ ఉన్నారు. గ్రామంలో స్వచ్ఛందంగా భూపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి నాయకులు చేరుతున్నాను. శుక్రవారం రోజు సిరికొండ మండల్ గడుకోల్ గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్స్ మచ్చర్ల రమేష్ రెడ్డి అరుగుల విజయ రాజేశ్వర్ %దీ=హా% పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి , రామచందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రూరల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి గ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారులి